## శ్రీవిరోధి నామ సంవత్సరం రాజాది నవనాయకులు

| | | | |
|---|---|---|---|
| రాజా | శుక్ర | మంత్రి | కుజ |
| సేనాధిప | చంద్ర | పూర్వసస్యాధిప | శుక్ర |
| పరసస్యాధిప | చంద్ర | ధాన్యాధిప | బుధ |
| రసాధిప | రవి | నీరసాధిప | గురు |
| అర్ఘాధిప | చంద్ర | మేఘాధిప | చంద్ర |

## ఉపనాయకులు

| | | | |
|---|---|---|---|
| పశ్వాధిప | శుక్ర | కోశాధిప | శుక్ర |
| అశ్వాధిప | శుక్ర | గజాధిప | కుజ |
| యుద్ధాధిప | చంద్ర | వ్యాపారాధిప | రవి |
| ఛత్రాధిప | గురు | వ్యవహారాధిప | శని |
| దేవాధిప | గురు | ద్రవ్యాధిప | రవి |
| నరాధిప | గురు | వస్త్రాధిప | శని |
| స్త్రీణామధిప | చంద్ర | రత్నాధిప | చంద్ర |
| సర్పాధిప | చంద్ర | మాంగల్యాధిప | రవి |
| మృగాధిప | శుక్ర | వృక్షాధిప | బుధ |
| పశునాయక | శ్రీకృష్ణ | సర్వేషామధిప | శుక్ర |

## మేషాదిరాశుల ఆయవ్యయము

| రాశి | ఆయు | వ్యయం | రాశి | ఆయు | వ్యయం |
|---|---|---|---|---|---|
| మేష | 11 | 05 | వృషభ | 05 | 14 |
| మిథున | 11 | 11 | కటక | 05 | 08 |
| సింహ | 08 | 05 | కన్యా | 11 | 05 |
| తులా | 05 | 14 | వృశ్చిక | 11 | 05 |
| ధనుష్ | 08 | 11 | మకర | 02 | 14 |
| కుంభ | 02 | 14 | మీన | 08 | 11 |

## అశ్వీన్యాది నక్షత్ర కందాయ

| నక్షత్రం | ప్ర | ద్వి | తృ | నక్షత్రం | ప్ర | ద్వి | తృ |
|---|---|---|---|---|---|---|---|
| అశ్విని | 2 | 1 | 0 | విశా | 7 | 1 | 0 |
| భరణి | 5 | 2 | 3 | అనూ | 2 | 2 | 3 |
| కృత్తికా | 0 | 0 | 1 | జేష్ఠా | 5 | 0 | 1 |
| రోహి | 3 | 1 | 4 | మూలా | 0 | 1 | 4 |
| మృగ | 6 | 2 | 2 | పూ.షా | 3 | 2 | 2 |
| ఆర్ద్రా | 1 | 0 | 0 | ఉ.షా | 6 | 0 | 0 |
| పునర్వ | 4 | 1 | 3 | శ్రవణా | 1 | 1 | 3 |
| ఆశ్లే | 2 | 0 | 4 | ధనిష్ఠా | 4 | 2 | 1 |
| మఘా | 5 | 1 | 2 | శత | 7 | 0 | 4 |
| పుబ్బా | 0 | 2 | 0 | పూభా | 2 | 1 | 2 |
| హస్తా | 6 | 1 | 1 | ఉ.భా | 5 | 2 | 0 |
| చిత్తా | 1 | 2 | 4 | రేవతి | 0 | 0 | 3 |
| స్వాతి | 4 | 0 | 2 | | | | |

**విషమేత్వర్థలాభఃస్యాత్ సమే తు సమతా భవేత్ ।**
**శూన్యే శూన్యమవాప్నోతి కందాయఫలమీదృశం ।**
**ఆదిశూన్యే మహావ్యాధిః మధ్యశూన్యే మహద్భయమ్ ।**
**అంత్యశూన్యే రోగపీడా త్రిశూన్యే మరణం ధ్రువమ్ ॥**

## అథ వృష్ట్యాది వింశోపకములు

వృష్టి 13, ధాన్య 11, తృణ, 15, శీత 15, ఉష్ణ 11, వాత 13, ప్రజావృద్ధి 15, ప్రజాక్షయ 15, రాజవిగ్రహ 11, క్షుదా 9, తృషా 5, నిద్రా 1, ఆలస్య 11, ఉద్యోగ 3, శాంతి 13, క్రోధ 11, దండ 3, భేద 1, మైత్రి 13, రసనిష్పత్తి 7, ఫలనిష్పత్తి 11, ఉత్సాహ 9, శలభ 19, శుక 11, మూషక 9, అతివృష్టి 11, అనావృష్టి 9, స్వచక్ర 7, పరచక్ర 9, పర చక్రనాశ 11, రత్న 19, వస్త్ర 17, తైల 13, దుకూల 13, ఊర్ణవస్త్ర 7, క్షామ 17, వల్కల 15, భూర్జపత్ర 19, సువర్ణ 15, తామ్ర 3, వంగ 19, కాంస్య 17, రజత 11, లోహ 19, త్రపు 9, పిత్తల 13, సీస 13, ఉగ్రప్రకృతి 13, సౌమ్యప్రకృతి 11, పాపప్రకృతి 15, పుణ్య ప్రకృతి 13, వ్యాధి 9, భైషజ్య 7, ఆచార 11, అనాచార 7, మరణ 15, జనన 21, దేశోపద్రవ 9, దేశశాంతి 15, చోరభయ 7, చోరనాశ 21, అగ్నిభయ 7, అగ్నినాశ 17, విషభయ 19, విషనాశ 13, సేవకత్వ 17, స్వామిత్వ 15, నిజధన 7, పరధన 11, ద్యూత 11, పుంశ్చలీకరణ 7, జారణ 17, జారణనాశ 7, మారణ 11, మారణనాశ 13, స్తంభన 13, స్తంభననాశ 11, మోహన 19, మోహననాశ 13, ఉచ్చాటన 13, ఉచ్చాటననాశ 5, వశీకరణ 13, వశీకరణనాశ 21, వాత ప్రకృతి 11, పిత్త ప్రకృతి 17, కఫప్రకృతి 5, ద్వంద్వజ 9, సన్నిపాత 13, యశ 17, అపయశ 21, గర్వ 7, ఉగ్రతా 9, ప్రపంచ 11, భూతబాధా 13, భూతబాధోపశమన 15, గ్రహదోష 17, గ్రహ దోషోప శమన 19, అండజ 9, జరాయుజ 5, స్వేదజ 15, ఉద్బిజ 11, పుణ్య 21.0990, పాప 2.10970, లాభ 13, సర్వనిష్పత్తిః 18

## గురు - శుక్రాస్త విచారః

17-02-2010న గురువు పూర్వమునందు అస్తమించి 12-02-2010న పశ్చిమమున ఉదయించును.

17-12-2009 న శుక్రుడు పశ్చిమమునందు అస్తమించి 08-02-2010న పూర్వమునందు ఉదయించును.

పైన తెలిపిన దినములందు శుభకార్యములు చేయరాదు.

## శ్రీవిరోధి నామ సంవత్సరం నవనాయకుల ఫలము

జ్వాలాగ్నిప్రబలా ప్రోక్తా ధాన్యౌషధి ప్రపీడనమ్ ।
మనుష్యాణాం భవేత్పీడా విరోధివత్సరే ప్రియే ॥

**రాజా – శుక్ర ఫలం**

శుక్రస్య రాజ్యే సజలం మహీతలం వసుంధరా పార్థివ సజ్జనానామ్ ।
ఫలంతి వృక్షాఃప్రసవాశ్చ ధేనవో భవంతి లోకాః సుఖినో మహర్షయః ॥

**మంత్రి – మంగళ ఫలం**

ఖండవృష్టిస్తు సస్యానాం ధాన్యానాం చ మహర్ఘతా ।
క్రీడంతి తస్కరాస్తత్ర యత్ర మంత్రీ ధరాసుతః ॥

**సేనాధిప – చంద్ర ఫలం**

అతివర్షమతీ చార్ఘమరోగాః సుఖినో ప్రజాః ।
బహుక్షీరప్రదా గావో చంద్రే సేనాధిపే సతి ॥

**పూర్వసస్యాధిప – శుక్ర ఫలం**

నిరోగం చ జగత్సర్వం భయముక్తం తథైవ చ ।
పచ్యంతి సర్వధాన్యాని యత్ర సస్యాధిపే భృగుః ॥

**పరసస్యాధిప – చంద్ర ఫలం**

సమర్ఘం జాయతే ధాన్యం సర్వం వృష్టిరనుత్తమా ।
సర్వ ధాన్యాని పచ్యంతి యత్ర సస్యాధిపశ్శశీ ॥

**ధాన్యాధిప – బుధ ఫలం**

బుధే ధాన్యాధిపే జాతే ఉక్తకాలే భవేద్యది ।
కాననం చ జగత్సర్వం లోకాః స్యు సుఖినః సదా ॥

**రసాధిప – రవి ఫలం**

గుడ తైలం ఘృతం క్షౌద్రమాజ్యాని వివిధాని చ ।
క్షీణం సర్వం ప్రజాయంతే రసానామధిపే రవౌ ॥

**నీరసాధిప – గురు ఫలం**

పూగీఫలాన్యఖిలరత్నసువర్ణధాన్యం పీతాదివస్త్ర కుసుమాని చ చందనాని ।
వేదేరతో ద్విజగణాః సుఖినో భవంతి భూమౌ నృపాశ్చ నీరసేశ సురేశ పూజ్యే ॥

**అర్ఘాధిప – చంద్ర ఫలం**

సువృష్టిః సర్వసస్యానామభివృద్ధిశ్చ జాయతే ।
మహతీ చార్ఘవృద్ధిఃస్యాత్ చంద్రేచార్ఘాధిపే సతి ॥

**మేఘాధిప – చంద్ర ఫలం**

సోమే మేఘాధిపే జాతే జలపూర్ణా వసుంధరా ।
సర్వధాన్యాని వర్ధంతే వృక్షాణాం ఫలమక్షయమ్ ॥

**పశుపాలక – శ్రీకృష్ణ ఫలం**

పశువృద్ధిః సుభిక్షం చ బహుసస్యార్ఘసంపదం ।
సంపూర్ణతృణవృద్ధిశ్చ గోపాలః పశునాయకః ॥

**ద్రోణనామక – మేఘ ఫలం**

ద్రోణ మేఘము పూర్వమునందు ఉత్పత్తియై ప్రజలు సంతానవృద్ధితో సంతుష్ఠులగుదురు. భూమియు సస్యసమృద్ధి కలిగియుండును. మేఘములు సకాలంలో సమృద్ధిగా వర్షములు కురియజేయును. వృష్టి ప్రమాణం 4 అఢక వృష్టియగును.

**సింహస్థ శనిచార ఫలం**

ఫలమృగేంద్రసంస్థేఖర్కసుతేఖశ్వనాగజనాః స్యురన్యాయపథానుగాశ్చ ।
బాహ్లీకగాంధారకచీనకోష్టసద్మాని కన్యాగణికాశ్చ నష్టాః ॥

**కన్యాస్థ శనిచార ఫలం**

కన్యాస్థితే సూరిసుతే తురంగమృగేభ ధాన్యార్ఘసువృష్టివృద్ధిః ।
నష్టం తదా దారుకపంచకం స్యాద్రసాశ్చ షడ్భూపతయశ్చ నష్టాః ॥

**ఆర్ద్రా ప్రవేశ ఫలం:–** జ్యేష్ఠ కృష్ణ అమావాస్య సోమవారం రోజున ఆర్ద్రా నక్షత్రము మృగశిరా నక్షత్రమునందు పగలు ప్రవేశించుటవల్ల సుభిక్షమగును. పంటలు ఉత్తమ ఫలముల నిచ్చును. దేశములో నానావిధముల భయోత్పాదములు సంభవించును. **అమావాస్య ఫలం–** చోర భయం, రాజులకు అనిష్టము. **సోమవారం ఫలం–** దేశాద్యంతము సుభిక్షము. **మృగశిరా నక్షత్ర ఫలం–** ధాన్యము, వస్త్ర, నెయ్యి మున్నగునవి తేజమగును. **గండ యోగ ఫలం–** అన్ని జీవులచే దుష్ట కర్మాలాచరణ. వృష్ఠిప్రమాణం 4 అఢక వృష్టి అగును.

**దశభాగాః సముద్రేషు షడ్భాగాః పర్వతేషు చ ।**
**చత్వారో భువి పర్జన్యో హ్యేవం వర్షతి చ త్రిధా ॥**

# శ్రీవిరోధి సంవత్సరపు ఫలసంగ్రహము

విరోధి సంవత్సరమునందు శుక్రుడు రాజు, కుజుడు మంత్రి అగుటవల్ల, వర్షములు బాగుగా కురిసి, పంటలు బాగుగా పండి సమృద్ధిగా ధనమును కలిగియున్ననూ, అగ్నిభయము, రోగాదులవల్ల ప్రజలు పీడితులగుదురు. పాలకులలో పరస్పర వైషమ్యములతో నష్టములు కలిగి, అతివృష్టి, యుద్ధాది భీతితో ప్రజలు దుఃఖితులగుదురు. పూర్వసస్య, అర్ఘ, మేఘ, రత్న, యుద్ధ, స్త్రీ, సర్వాధిపతి చంద్రుడగుటవల్ల, నీరస, ఛత్ర, దేవ, నరాధిపతి గురువు అగుటవల్ల, పూర్వసస్య, పశు, అశ్వ, మృగ, కోశాధిపతి శుక్రుడగుటవల్ల, వస్త్ర, వ్యవహారాధిపతి శని అగుటవల్ల వ్యాపారమునందు హెచ్చుతగ్గులుండును. వృక్ష, మరియు ధాన్యాధి పతి బుధుడు సరియైన సమయమునందు వర్షము కురిసి, పంటలు ఉత్తమ ఫలములు కలుగును. దేశమందు సుభిక్షము కలుగును. ఈ విధంగా అధికపాలు శుభగ్రహములదే ఆధిపత్యముందుటవల్ల అధికముగా శుభఫలములు కలుగును.

| తేది | సంక్రమణ | ఘం.ని. | వారం | తేది | పుణ్యకాలం | |
|---|---|---|---|---|---|---|
| 13.4.09 | మేష | 26.10 | సోమ | 14.4.09 | 08.18 | వరకు |
| 14.4.09 | వృషభ | 24.35 | గురు | 15.4.09 | 06.59 | వరకు |
| 15.6.09 | మిథున | 10.39 | సోమ | 15.6.09 | 17.03 | వరకు |
| 16.7.09 | కటక | 26.07 | గురు | 16.7.09 | 14.07 | తరువాత |
| 17.8.09 | సింహ | 13.31 | సోమ | 17.8.09 | 19.55 | వరకు |
| 17.9.09 | కన్యా | 13.58 | గురు | 17.9.09 | సూర్యాస్తమం | వరకు |
| 17.10.09 | తులా | 24.35 | శని | 18.10.09 | 06.35 | వరకు |
| 16.11.09 | వృశ్చిక | 22.02 | సోమ | 16.11.09 | 15.38 | తరువాత |
| 16.1.2010 | ధనుష్ | 9.49 | బుధ | 16.12.09 | 16.13 | వరకు |
| 14.2.2010 | మకర | 17.27 | గురు | 14.1.2010 | 17.27 | తరువాత |
| 12.2.2010 | కుంభ | 28.12 | శుక్ర | 13.2.2010 | 10.36 | వరకు |
| 14.3.2010 | మీన | 23.54 | రవి | 14.3.2010 | 17.54 | నంతర |

## వర్షనక్షత్రం సూచించు చక్రం

| తేది | నక్షత్రం | గం.ని. | చం.నక్షత్రం | పు.స్త్రీ | ర చం | వాహన | వృష్టిఫలం |
|---|---|---|---|---|---|---|---|
| 13.04.09 | అశ్వి | 26 10 | జ్యేష్ఠ | పు నపుం | చం.సూ | వ్యాఘ్ర | అతి |
| 27.04.09 | భర | 18 27 | రోహి | పు పు | చం.సూ | గజ | అతి |
| 11.05.09 | కృతి | 13 26 | జ్యేష్ఠ | పు నపుం | చం.సూ | గజ | సువృ |
| 25.05.09 | రోహి | 10 53 | రోహి | పు పు | సూ.సూ | సింహ | ఖండ |
| 08.06.09 | మృగ | 10 21 | జ్యేష్ఠ | పు నపుం | సూ.సూ | వ్యాఘ్రా | తుషార |
| 22.06.09 | ఆర్ద్రా | 11 15 | మృగ | స్త్రీ పు | చం.సూ | అశ్వ | ఖండ |
| 06.07.09 | పున | 12 57 | మూల | స్త్రీ పు | చం.సూ | అశ్వ | సువృ |
| 20.07.09 | పుష్య | 14 25 | ఆర్ద్రా | స్త్రీ స్త్రీ | చం.చం | అశ్వ | అతి |
| 03.08.09 | ఆశ్లే | 14 49 | పూషా | స్త్రీ స్త్రీ | చం.చం | గార్ధభ | అతి |
| 17.08.09 | మఘ | 13 31 | ఆర్ద్రా | స్త్రీ స్త్రీ | చం.చం | గార్ధభ | సువృ |
| 31.08.09 | పూఫ | 09.60 | పూషా | స్త్రీ పు | సూ.చం | అశ్వ | ఖండ |
| 13.09.09 | ఉఫ | 27 55 | పున | స్త్రీ స్త్రీ | చూ.చం | మహిష | తుషార |
| 27.09.09 | హస్త | 19 04 | పూషా | స్త్రీ పు | సూ చం | సూకర | ఖండ |
| 11.10.09 | చిత్రా | 07 26 | పున | స్త్రీ స్త్రీ | సూ.చం | గార్ధభ | సువృ |
| 24.10.09 | స్వాతి | 17.04 | పూషా | స్త్రీ పు | సూ.చం | గజ | అతి |
| 06.11.09 | విశా | 24.11 | ఆర్ద్రా | నపుంస్త్రీ | సూ.చం | వ్యాఘ్ర | అతి |
| 19.11.09 | అనూ | 29.04 | మూల | నపుం పు | సూ.సూ | గజ | సువృ |
| 03.12.09 | జ్యేష్ఠ | 08.08 | మృగ | నపుం పు | సూ.సూ | సూకర | ఖండ |

## శ్రీవిరోధి సంవత్సరం కర్కసంక్రమణ ఫల విచారం

శ్రీవిరోధినామ సంవత్సరం ఆషాఢ మాస కృష్ణపక్షం గురువారం నవమి, తేది 16-07-2009 50 ఘటి 37 ఫళ (26.07ని.) కు సూర్యుడు భరణినక్షత్రము నందు కర్కరాశిలో ప్రవేశిస్తాడు. 'వింశతి (త్రింశతి వా) కర్కటగేపూర్వే...' అను ప్రమాణము ప్రకారము కర్కాటక సంక్రమణమునందు సంక్రమణము కంటే ముందుగా 30 ఘడియలు సంక్రమణ పుణ్యకాలముండును. అందుచేత ఆదినము మధ్యాహ్నం 14.07 ని.ల నుండి సూర్యాస్తమము వరకు కర్కసంక్రమణ దక్షిణాయన పర్వపుణ్యకాలముండును. ఆ ప్రయుక్తం స్నాన, తర్పణ, దానాదులను చేయవలెను.

## శ్రీవిరోధి సంవత్సరం మకర సంక్రమణ ఫల విచారము

శ్రీవిరోధిసం॥ పుష్య కృష్ణ చతుర్దశి గురువారం (తేది 14-1-2010) సూర్యుడు 26 ఘటీ 34 పళ (సాయంత్రం 05-27 ని.)లకు పూర్వాషాఢ నక్షత్రము నందు మకరరాశిలో ప్రవేశించును. అందువల్ల తేది 13-1-2010 బుధవారమే **భోగి పండుగ.**

**సంక్రమణ పుణ్యకాలం:** తేది 14-1-2010 గురువారము, సాయంత్రం 05-27ని. నుండి సూర్యాస్తమం వరకు ఉత్తరాయణ పర్వపుణ్యకాలముండును. పర్వపుణ్యకాల ప్రయుక్తం స్నానదానాది, షట్తిలకర్మలైన తిలస్నాన, తిల దీపము వెలిగించుట, తిలహోమము, తిలతర్పణము, తిలభక్షణము, తిలదానము చేయవలెను.

## మకర సంక్రమణ స్వరూపం

శ్రీవిరోధిసం॥ పుష్య కృష్ణ చతుర్దశి గురువారం (తేది 14-1-2010) సూర్యుడు 26 ఘటీ 34 పళ (సాయంత్రం 05-27 ని.)లకు పూర్వాషాఢ నక్షత్రమునందు మకరరాశిలో ప్రవేశించును. సంజ్ఞా - నందా, దిశాముఖం - ఉత్తర, దిశాగమన -పూర్వం, దిశాదృష్టి- ఆగ్నేయ, వాహన-అజ, ఉపవాహన-వృషభ, తత్ ఫల-పీడా, వస్త్ర - కంబల, స్థితి - నిద్రా, భూషణ-హోమ, ఆయుధ-అంకుశ, పాత్ర - హస్త, భక్షణ - మధు, లేపన - కుంకుమ, జాతి - వైశ్య, పుష్ప - మల్లిక, ఫల - తింత్రిణి, ఆభరణ - నీల, కంచుక - చర్మ, అవస్థ - అతివంద్యా, స్నాన - స్నానోదక - అగరు, ఛత్ర - పలాశ.

**సంక్రమణ నామాదులు:** వారనామము నందానామక సంక్రమణ మగుటవల్ల మీమాంస, తర్క వేదాంత మున్నగు శాస్త్రపారంగత వైదిక బ్రాహ్మణులకు సుఖకరమగును.

**గమన ఫలము:** పూర్వదేశము జనులకు మృత్యుభయం.

**దృష్టిఫలం:** పూర్వదేశపు జనులకు శత్రువుల పీడ, దక్షిణదేశపు రాజులకు పశ్చిమదేశపు రాజులచే అపజయము కలుగును. **పగలు రెండవ ప్రహరం:** శూద్రులకు కృషితో సుఖం, రాజులకు అనిష్టం. **ఉపవాహనం వృషభం:** ఎద్దులకు, రైతులకు పీడా, ధాన్యములు తక్కువ దిగుబడి కలుగును.

**సంక్రమణ ఫలం:** ఏఏ వస్తువులు స్వీకరించునో ఆ వస్తువుల ధరలు అధికమగుటగాని నాశనమగుటగాని జరుగును..దీనివల్ల వ్యాపారులకు భీతి కలుగును. సంక్రమణ ఏదిక్కునుండి వచ్చునో ఆదిక్కునున్న దేశము లకు సౌఖ్యము, సంక్రమణ ఏదిక్కుకు పయనించునో ఆ దిక్కున వున్న దేశములకు దుఃఖము. సంక్రమణ దృష్టి ఏదిక్కునకు ఉన్నచో ఆదిక్కున దేశములకు వివిధరీతిగా హాని సంభవించును. బ్రాహ్మణులకు, వృద్ధులకు పీడ, సప్తమి అయినందున జనులకు ఆకలి-అగ్ని భయముచే

**జన్మనక్షత్రానుసారం సంక్రమణ ఫలం:**

| యాత్ర | సుఖ | పీడా | వస్తులాభ | అర్ధహాని | ధనలాభం |
|---|---|---|---|---|---|
| 3 | 6 | 3 | 6 | 3 | 6 |
| పూ.షా | ధని | భర | మృగ | పుబ్బా | చిత్తా |
| | శత | | ఆర్ద్రా | | స్వాతి |
| ఉ.షా | పూ.భా | కృత్తి | పున | ఉత్త | విశా |
| | ఉ.భా. | | పుష్య | | అను |
| శ్రవణ | రేవ | రోహి | ఆశ్లే | హస్తా | జ్యేష్ట |
| | అశ్వి | | మఘా | | మూల |

## గ్రస్తోదయ ఖండగ్రాస సూర్యగ్రహణం

ఈ సంవత్సరము ఆషాఢ కృష్ణ అమావాస్యా బుధవారం తేది 22-07-2009 ఉదయాత్ పూర్వం పుష్య నక్షత్రమునందు సూర్యగ్రహణమారంభమగును. రవి ఉదయం 5.52, మధ్య 06-21, మోక్షం 7-19ని.

ఉదయాత్ పూర్వమునందు సూర్యగ్రహణము ప్రారంభ మగుటవల్ల వెనుకటి దినము సూర్యాస్తమం నుండియే

వేధారంభమగును. బాల, వృద్ధ గర్భిణిస్త్రీలకు రాత్రి గం. 10.00ల వరకు ఫలహారము తీసుకొనుటకు అవకాశ మున్నది. సూర్యగ్రహణము విడిచిన తరువాత స్నానాదులను ముగించి, జలాహరణ, పాకాదులను ఆచరించవలెను. దివిసీగౌరీ వ్రతాచరణ ప్రయుక్తం అభ్యంజన, నవవస్త్ర ధారణ, పూజాదులు ఆచరించవలెను. ఈ దినము వృందావనమున్నచోట పంచామృతాభిషేకము, ఫలసమర్పణ, హస్తోదకాలు చేయ కుండా మంగళారతి గావించి భోజనాదులను చేయవలెను.

**సూర్యగ్రహణ ఫలం**

| | | | | |
|---|---|---|---|---|
| శుభ ఫల | వృషభ | కన్యా | తులా | కుంభ |
| మిశ్రఫల | మిథున | వృశ్చిక | మకర | మీన |
| అశుభఫల | కర్కాటక | సింహ | ధను | మేష |

## ఖండగ్రాస చంద్రగ్రహణం

ఈ సంవత్సరము పుష్య శుద్ద పూర్ణిమా గురువారం తేది 31-12-2009 రాత్రి ఆర్ద్రా నక్షత్రము నందు చంద్రగ్రహణ మారంభమగును. స్పర్శ మధ్యరాత్రి 12.23, మధ్య 12-53, మోక్షం 01-23ని. మధ్యాహ్నం 03.23 నుండి వేధారంభమగును. బాలులు, వృద్ధ, గర్భిణీ స్త్రీలకు రాత్రి 7.00 ల వరకు అల్పాహారమునకు అవకాశమున్నది.

**చంద్రగ్రహణ ఫలం**

| | | | | |
|---|---|---|---|---|
| శుభ ఫల | మేష | సింహ | కన్యా | మకర |
| మిశ్రఫల | వృషభ | తులా | ధను | కుంభ |
| అశుభఫల | మిథున | కర్క | వృశ్చిక | మీన |

## సూర్యగ్రహణం

ఈ సంవత్సరము పుష్య కృష్ణ అమావాస్యా శుక్రవారం తేది 15-01-2010 మధ్యాహ్నం ఉత్తరాషాఢ నక్షత్రం, మకరరాశి యందు సూర్యగ్రహణమారంభమగును. పగలు గ్రహణ మారంభమగుటచే ముందురోజు రాత్రి 11.23ని.లకు వేధారంభమగును. స్పర్శ ప్రాతః 11.23, మధ్య 13-25, మోక్షం 15-11ని. కుంభకోణము నందు కంకణాకృతి సూర్య గ్రహణం 13.23 నుండి 13.27వరకు కనబడును. బాల, వృద్ధ, గర్భిణీ స్త్రీలకు పగలు గం. 07.00ల వరకు ఫలహారం తీసుకొనుటకు అవకాశమున్నది. సూర్యగ్రహణము విడిచిన తరువాత స్నానాదులను ముగించి, దేవపూజా, నైవేద్యము, శ్రాద్ధాదులు గావించి, భోజనాదులను చేయవలెను.

**సూర్యగ్రహణ ఫలం**

| | | | | |
|---|---|---|---|---|
| శుభ ఫల | వృశ్చిక | సింహ | మీన | మేష |
| మిశ్రఫల | వృషభ | కర్క | కన్యా | ధను |
| అశుభఫల | మకర | కుంభ | మిథున | తులా |

గ్రహణము ప్రారంభమైన వెంటనే వేసుకొన్న దుస్తులతోనే స్నానము చేయవలెను. వేరే దుస్తులు ధరించి స్నానము చేయరాదు. జననాశౌచము మరియు మృతాశౌచము ఉన్నవారికి సహితము గ్రహణము సమయములో తాత్కాలిక శుద్ధి వుండును. అలాంటివారు కూడా స్నానదానాదులను ఆచరించవలెను. గ్రహణసమయమునందు ఏపదార్థములను తయారుచేయరాదు. ఒకవేళ తెలియక తయారు చేసినట్లయితే ఆ పదార్థములను గ్రహణ సమయమున కాని తరువాత కూడా తినరాదు. గ్రహణ సమయమునందు స్నానము చేయనిచో అయుస్సు క్షీణించును. గ్రహణ సమయమున నిద్రచేసిన జ్వరాదిపీడ, మూత్రము విసర్జించిన కుష్టాదిరోగములు కలుగును. ఆహారము భుజించిన నరకప్రాప్తి అని ప్రమాణ మున్నది. గ్రహణము ప్రారంభమైన వెంటనే మరియు గ్రహణము విడిచిన తరువాత స్నానము, గ్రహణ మధ్యము వరకు తర్పణ దానాదులను చేయవలెను. మొదట ఉపదేశము పొందిన మంత్రముల జపమును గ్రహణ సమయము నందు చేయవలెను. లేనిచో మంత్రముల ప్రభావము తగ్గిపోవును. క్రొత్త మంత్రముల ఉపదేశము స్వీకరించడానికి గ్రహణ సమయము మిక్కిలి మంచి కాలమైనది. ఉపదేశము తీసుకొన్న మంత్రముల జపముతో మంత్రసిద్ధి కలుగును. స్పర్శ సమయమున ఆచరించే స్నానము లక్ష స్నానముల ఫలమును, మోక్షము తరువాత చేయు స్నానము అనంతస్నానముల ఫలమును కలుగజేస్తుంది. గ్రహణ మధ్యములో చేయు శ్రాద్ధము మరియు హోమములు కోటి శ్రాద్ధహోమముల ఫలమును కలుగజేస్తాయి. స్నానశ్రాద్ధాదులు చేయనివారు బురదలో చిక్కిన పశువువలె అతికష్టమును పొందుతారు. గ్రహణ ప్రారంభ సమయమున దేవ, పితృలకు, మధ్య కాలము మనష్యులకు అంత్యకాలం రాక్షసులకు శుభ దాయకము. కావున దేవ, పితృలకు ప్రియమైన కాలములో పూజా, దాన, శ్రాద్ధాదులను చేస్తే సమస్త భూదానఫలము వచ్చును. శ్రాద్ధమును అన్నముతో చేయక బియ్యపుపిండితో గాని సువర్ణముతో గాని చేయవలెను. గ్రహణసమయంలో సత్ప్రవర్తన కలిగిన శ్రేష్ఠ బ్రాహ్మణులకు శక్త్యనుసారముగా దక్షిణదానాదులను చేయవలెను.

### గ్రహణసమయమున

### స్నాన,దాన, క్రమము స్నాన సంకల్పము

*అచమ్య, ప్రాణానాయమ్య, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీశ్రీరాఘవేంద్ర తీర్థ గుర్వంతర్గత*

*భారతీరమణముఖ్యప్రాణాంతర్గత సీతాపతి శ్రీమూల రామచంద్ర ప్రేరణయా సీతాపతి శ్రీమూలరామచంద్ర ప్రీత్యర్థం సూర్య (చంద్ర) గ్రహణ పీడాపరిహారార్థం (తుంగభద్రా) నదీస్నాన మహం కరిష్యే* అని పలుకుచూ స్నానము చేసి అర్ఘ్యాదులను ఇచ్చిన తరువాత, **"నాగపాశ ధరోదేవో వరుణో మకరవాహనః సజలాధి పతిః సూర్యగ్రహ పీడాం వ్యపోహతు॥** అని పలుకుచూ శ్రీవరుణ దేవుని ప్రీతికై చేతియందు నీళ్ళు తీసుకొని అర్ఘ్యము ఇచ్చిన గ్రహణపీడా తగ్గుతుంది.

***శుభపుణ్యతిథౌ సమస్త పిత్రంతర్యామి శ్రీమధ్వ వల్లభ శ్రీమజ్జనార్దన వాసుదేవ ప్రీత్యర్థం సూర్యో (చంద్రో) పరాగకాలే తిలతర్పణం కరిష్యే ॥ అనేన తిలతర్పణేన సమస్త పిత్రంతర్యామి శ్రీమధ్వవల్లభ శ్రీమజ్జనార్దన వాసుదేవః ప్రియతాం ప్రీతో వరదో భవతు.***

**గ్రహణశాంతి –** గర్గాచార్యులు తెలిపినట్లుగా గ్రహణ శాంతి చేయవలెను. లేనిచో వెండిసూర్యబింబము, స్వర్ణనాగ బింబము చేయించి నేతితో నింపిన గిన్నెయందు ఉంచి పూజించి, ***సూర్యాం (చంద్రాం) తర్యామి శ్రీలక్ష్మీ నరసింహ ప్రేరణయా శ్రీలక్ష్మీ నరసింహ ప్రీత్యర్థం సూర్యో (చంద్రో) పరాగపీడాపరిహార్థం సనాగసూర్య (చంద్ర) బింబదాన మహం కరిష్యే*** అని అక్షత నీళ్ళు వదలవలెను. ***"తమోమయ మహాభీమ సోమసూర్య విమర్దన। హేమతారా ప్రదానేన మమ శాంతిప్రదోభవ ॥ విధుంతుద నమస్తుభ్యం సింహికానందనాచ్యుత । దానేనానేన నాగస్య రక్ష మాం వేదజాత్ భయాత్ ॥"*** అని దక్షిణదాన మివ్వడముతో కూడా గ్రహణశాంతి కలుగును.

## శ్రీవిరోధి నామ సంవత్సరపు రాశిఫలములు

***మేషరాశి:*** గురువు ధనురాశియందున్నప్పుడు ధనహాని, స్థానచ్యుతి, కష్టనష్టములు, పిల్లలకు కష్టములు సంభవించును. గురువు కుంభరాశిలో వున్నప్పుడు పుత్రప్రాప్తి, స్థానమానముల లభ్యత కలుగును. వ్యాపారం లాభదాయకంగా ఉంటాయి. శని సింహరాశియందు మనక్లేశము, అశాంతి, అసంతృప్తి ఉండును. కుజుడు మేషరాశి యందున్నప్పుడు విత్తక్షయము, ప్రవాసము, రోగాదులు, మరణభీతి, కుజుడు వృషభరాశి యందున్నప్పుడు ధననాశము, మిథునరాశి యందున్నప్పుడు వసతి, రాజసన్మానము, శుభకరములు, కర్క సింహరాశి యందున్నప్పుడు మనఃక్లేశము, శత్రుపీడా, అవమానములు కలుగును.

***వృషభరాశి:*** గురువు భాగ్యరాశియందు సకల సౌభాగ్యప్రాప్తి, సకల కార్యములందు జయము, శుభ కార్యములు జరిగి మనస్సుకు సుఖము, శాంతి లభిస్తుంది. గురు కుంభరాశి యందున్నప్పుడు ధనహాని, స్థానచ్యుతి. కష్టనష్టములు, పిల్లలకు కష్టములు సంభవించును. శని సింహరాశియందు సకల సౌఖ్యప్రాప్తి, కుజుడు మేష–వృషభ రాశియందున్నప్పుడు విత్తక్షయ, ప్రవాసము, రోగాది, మరణభీతి, కర్కయందు సంచరించునప్పుడు శుభఫలములు కలుగును.

***మిథునరాశి:*** గురువు అష్టమరాశియందున్నప్పుడు అకారణ ప్రయాణం, దుఃఖకర ప్రయాణం, అశుభములు, హానికర ఘటనలు, ధననష్టం మరియు సంకష్టములు పీడిస్తాయి. గురు కుంభరాశిలో సకల సౌభాగ్యప్రాప్తి, కార్యములందు జయము, శభకార్యములు జరిగి మనస్సుకు శాంతి, సుఖము కలుగును. శని సింహరాశియందు సంచరించునపుడు మానసిక పీడా, ధనసంపత్తుకు చ్యుతి, సంతానహాని, కుజుడు మేషరాశి యందున్నప్పుడు కార్యములు సులభంగా జరిగి శుభఫలములను, వృషభ–మిథున రాశియందున్నప్పుడు మనఃక్లేశము, దానివల్ల దేహాలస్యము, కర్కరాశియందున్నప్పుడు శుభ–సంతోషములను కలిగించును.

***కర్కరాశి:*** గురువు సప్తమరాశియందున్న సత్కర్మలను, శుభ కార్యములు, యాత్రలు, స్త్రీ సుఖం, పుత్రసంతానము కలుగును. గురు కుంభరాశియందున్న అనవసర, దుఃఖకర ప్రయాణం, అశుభములు, హానికర ఘటనలు, ధననష్టం, సంకష్టములతో పీడిస్తాడు. శని కర్కరాశియందు సంచరించు నపుడు పత్ని, బంధు–బాంధవులు మరియు ధననాశము, కుజుడు మేషరాశి యందు కార్యసిద్ధి, వృషభమునందు సుఖము, మిథున–కర్కరాశియందు రోగములు, ధననాశం, భీతి కలుగ జేయును.

***సింహరాశి:*** గురువు షష్టరాశియందున్నప్పుడు శత్రుపీడా, రోగపీడా, సహోదరులవల్ల హాని, గురు కుంభరాశియందు సంచరించు నప్పుడు సత్కర్మలు, శుభ కార్యములు, యాత్రలు, స్త్రీ సుఖం, పుత్ర సంతానము కలుగును. శని సింహరాశిలో సంచరించునప్పుడు స్థానప్రాప్తి, ధనలాభం, సేవకుల లాభం, కుజుడు మేషరాశియందు అత్యంత కష్టము, వృషభమునందు అపజయమును, మిథున–కర్కరాశియందు ధననాశము, ప్రవాసము కలుగజేయును.

***కన్యారాశి:*** గురువు పంచమరాశియందు పుత్రప్రాప్తి, సాధు సజ్జనుల దర్శనమువల్ల శుభం, రాజానుకూలము, సహాయము లభిస్తుంది. గురు కుంభరాశి సంచారం శత్రుపీడా, రోగపీడా, సోదరులవల్ల హాని, శని సింహరాశిలో సంచరిస్తున్నప్పుడు ధననాశ, సంతానహాని, కుజుడు మేషరాశియందున్నప్పుడు విత్తక్షయం, ప్రవాసము, రోగాది మరణభీతి, కుజుడు

వృషభరాశి యందు వ్యసనములు, మిథున సంచారం కార్యములందు అపజయుము, కుజుడు కర్కరాశిలో రాజసన్మానం, శుభ ఫలములు కలుగును.

***తులారాశి:*** గురువు చతుర్ధ రాశి యందు బంధు బాంధవుల వల్ల దుఃఖము, పీడ. గురు కుంభరాశియందున్నప్పుడు పుత్ర ప్రాప్తి, సాధుసజ్జనుల దర్శనమువల్ల శుభం, రాజానుకూలం, సహాయము లభిస్తాయి. శని సింహరాశిలో సంచరించునపుడు ధననాశం, సంతానహాని, కుజుడు మేషరాశిలో నున్నప్పుడు ధననాశము, రోగ, మరణభీతి, కర్కరాశిలో కష్టనషములు కలుగును.

***వృశ్చికరాశి:*** గురువు తృతీయరాశియందు స్ధానవాశము, ఇష్టజనుల వియోగము, రోగపీడా, కార్యవిఘ్నములు కలుగును. గురు కుంభరాశిలో బంధుబాంధవులవల్ల దుఃఖము, పీడా, శని సింహరాశియందు సంచరించునపుడు తలపెట్టిన కార్యము లందు ఫలములేకపోవుట, శత్రువులచే ధనాపహరణము, భార్యాపిల్లలకు అనారోగ్యము సంభవిస్తుంది. కుజుడు మేష రాశిలో శుభ-సంతోషములతో సన్మానములు, వృషభ-మిథున యందు రోగ, ధననాశము, ప్రవాసము, కర్కయందు వ్యస నాదులు ఉండును.

***ధనస్సురాశి:*** గురువు ద్వితీయరాశియందు ధన-సంపత్తు ప్రాప్తి, కుటుంభసుఖము, కార్యసాధనము, గురు కుంభరాశియందు స్ధానవాశం, ఇష్ట జనుల వియోగము, రోగపీడా, కార్యవిఘ్నము కలుగును. శని సింహరాశిలో అనేకరీతిగా సుఖము, కీర్తి, వైభవం లభిస్తుంది. కుజుడు మేషరాశిలో సంచరిస్తున్నప్పుడు అవమానం, శతృపీడా, వృషభమునందు శుభఫలము, సంతోషము, మిథున-కర్కయందు రోగ, ధననాశము, భీతి కలుగజేయును.

***మకరరాశి:*** గురువు జన్మరాశియందున్నప్పుడు స్వదేశ లేక జన్మస్థలత్యాగము, అధిక ధనవ్యయము మరియు శత్రుత్వము కలుగును. కుంభరాశియందున్నప్పుడు ధన, సంపత్తు ప్రాప్తి, కుటుంబ సుఖము, కార్యసాధన. శని సింహరాశి యందు దుష్కర్మప్రవృత్తి, మానహాని, రోగపీడా, కుజుడు మేష-వృషభ రాశియందు సంచరిస్తున్నప్పుడు క్లేశము, దేహాయాసము, అవమానము, శత్రుపీడా, శత్రుభయము, మిథునమునందు వ్యసనాదులు తొలగించబడి సుఖమును, కర్కమునందు రోగపీడాదులు కలిగిస్తాడు.

***కుంభరాశి:*** గురువు ద్వాదశరాశియందున్నప్పుడు ధన సంపత్తివల్ల దుఃఖము, భయము, చింతలు కలుగును. గురువుకుంభరాశియందు స్వదేశలేక జన్మస్థల త్యాగము, అధిక ధనవ్యయము మరియు శతృత్వము కలుగజేయును. శని కర్కరాశియందు సంచరిస్తున్నప్పుడు సంతాన, పశు, మిత్రుల మరియు సంపద నాశనము, శని కర్కరాశియందు దారిద్ర్యము, ధార్మికకార్యములకు విఘ్నము, పితృసమనాశము, నిరంతర దుఃఖము. కుజుడు మేషరాశియందున్నప్పుడు మాన-సన్మానములు, వృషభ-మిథునమునందు సంచరిస్తున్నప్పుడు క్లేశము, శతృపీడా, కర్కరాశిలో ధననాశము, భీతి, అనారోగ్యము కలిగించును.

***మీనరాశి:*** గురువు ఏకాదశరాశిలో పుత్రప్రాప్తి, స్ధాన మానములు లభిస్తుంది. గురువు కుంభరాశియందున్నప్పుడు ధనసంపత్తివల్ల దుఃఖము, భయము, చింతలు కలుగును. శని సింహరాశిలో సంచరిస్తున్నప్పుడు పత్నికి అనారోగ్యము, కుజుడు మేషరాశిలో సంచరిస్తున్నప్పుడు ధననాశము, వృషభ సంచారము నందు రాజసన్మానం, వసతి, శుభఫలములు, మిథున-కర్కయందు శతృభీతి, క్లేశములు కలుగజేస్తాడు.

## *శ్రీవిరోధి సంవత్సరపు ముఖ్యమైన పండుగలు*

| | |
|---|---|
| చాంద్రమాన యుగాది | 27-3-2009 |
| సంపత్‌గౌరీవ్రతం | 29-3-2009 |
| శ్రీరామనవమి | 29-3-2009 |
| చిత్రాపూర్ణిమా, హంపిరథోత్సవ | 9-3-2009 |
| అక్షయతదియ | 27-4-2009 |
| నరసింహజయంతి | 7-5-2009 |
| జ్యోతిస్తంభ గౌరివ్రతం | 22-7-2009 |
| నాగచతుర్థి | 25-7-2009 |
| వరమహాలక్ష్మీవ్రతం | 31-7-2009 |
| యజుర్వేద ఉపాకర్మ | 5-8-2009 |
| ఋగ్వేద ఉపాకర్మ | 6-8-2009 |
| శ్రీరాఘవేంద్రతీర్థ గురుసార్వభౌముల- ఆరాధన | 7,8,9-8-2009 |
| శ్రీకృష్ణజన్మాష్టమి | 13-8-2009 |
| స్వర్ణగౌరి వత్రం | 23-8-2009 |
| వినాయకచతుర్థి | 24-8-2009 |
| అనంతచతుర్దశి | 3-9-2009 |
| శరన్నవరాత్రి ఆరంభం | 19-3-2009 |
| సరస్వతి ఆవాహన | 26-9-2009 |
| సరస్వతీ పూజ | 27-9-2009 |
| దుర్గాష్టమి | 26-9-2009 |
| మహానవమి | 27-9-2009 |
| విజయదశమి | 28-9-2009 |
| నరకచతుర్దశి | 17-10-2009 |
| ధనలక్ష్మీపూజా | 17-10-2009 |
| బలిపాడ్యమి | 19-10-2009 |
| ఉత్సానద్వాదశి, తుళసీవివాహ | 30-10-2009 |
| హనుమద్వ్రతం | 30-11-2009 |
| దత్తజయంతి | 29-11-2009 |
| మకర సంక్రమణ | 14-1-2010 |
| రథసప్తమి | 22-1-2010 |
| భీష్మాష్టమి | 23-1-2010 |
| మధ్వనవమి | 24-1-2010 |
| భారతపౌర్ణిమ | 30-1-2010 |
| మహాశివరాత్రి | 12-2-2009 |
| హోలి పౌర్ణిమ, కామదహనం | 28-2-2009 |

# వివాహాది ముహూర్తములు

## ఉపనయన ముహూర్తములు

| మాసం | పక్షం | తిథి | తేది | వారం | గం. ని. | లగ్నం |
|---|---|---|---|---|---|---|
| చైత్ర | కృష్ణ | 9 | 19-4-09 | రవి | 8-45 | వృషభ |
| చైత్ర | కృష్ణ | 10 | 20-4-09 | సోమ | 8-45 | వృషభ |
| వైశాఖ | శుక్ల | 3 | 27-4-09 | సోమ | 9-20 | వృషభ |
| జ్యేష్ఠ | శుక్ల | 9 | 01-6-09 | సోమ | 9-00 | మిథున |
| జ్యేష్ఠ | కృష్ణ | 3 | 11-6-09 | గురు | 8-40 | కర్క |
| జ్యేష్ఠ | కృష్ణ | 4 | 12-6-09 | శుక్ర | 8-40 | కర్క |
| జ్యేష్ఠ | కృష్ణ | 10 | 18-6-09 | గురు | 8-00 | మిథున |
| ఆషాఢ | శుక్ల | 2 | 24-6-09 | బుధ | 9-32 | కర్క |

## వివాహ ముహూర్తములు

| మాసం | పక్షం | తిథి | తేది | వారం | గం. ని. | లగ్నం |
|---|---|---|---|---|---|---|
| చైత్ర | కృష్ణ | 9 | 19-4-09 | రవి | 8-45 | వృషభ |
| చైత్ర | కృష్ణ | 10 | 20-4-09 | సోమ | 8-45 | వృషభ |
| వైశాఖ | శుక్ల | 3 | 27-4-09 | సోమ | 12-20 | అభిజిత్ |
| వైశాఖ | శుక్ల | 9 | 03-5-09 | రవి | 9-55 | మిథున |
| వైశాఖ | శుక్ల | 14 | 08-5-09 | శుక్ర | 8-40 | మిథున |
| వైశాఖ | కృష్ణ | 1 | 10-5-09 | రవి | 10-36 | కర్క |
| జ్యేష్ట | శుక్ల | 9 | 01-6-09 | సోమ | 9-00 | మిథున |
| జ్యేష్ట | కృష్ణ | 3 | 11-6-09 | గురు | 12-30 | అభిజిత్ |
| జ్యేష్ట | కృష్ణ | 4 | 12-6-09 | శుక్ర | 12-30 | అభిజిత్ |
| జ్యేష్ట | కృష్ణ | 10 | 18-6-09 | గురు | 12-30 | అభిజిత్ |
| ఆషాఢ | శుక్ల | 2 | 24-6-09 | బుధ | 12-30 | అభిజిత్ |
| ఆషాఢ | శుక్ల | 3 | 25-6-09 | గురు | 8-20 | మిథున |
| ఆషాఢ | శుక్ల | 9 | 01-7-09 | బుధ | 12-20 | అభిజిత్ |
| శ్రావణ | శుక్ల | 10 | 31-7-09 | శుక్ర | 10-20 | అభిజిత్ |
| శ్రావణ | కృష్ణ | 1 | 07-8-09 | శుక్ర | 10-20 | అభిజిత్ |
| శ్రావణ | కృష్ణ | 4 | 10-8-09 | సోమ | 11-05 | తులా |
| ఆశ్వీజ | శుక్ల | 2 | 20-09-09 | రవి | 9-50 | తులా |
| ఆశ్వీజ | శుక్ల | 3 | 21-9-09 | సోమ | 9-50 | తులా |
| కార్తిక | శుక్ల | 3 | 21-10-09 | బుధ | 10-45 | ధను |
| కార్తిక | శుక్ల | 10 | 28-10-09 | బుధ | 10-20 | ధను |
| కార్తిక | కృష్ణ | 3 | 05-11-09 | గురు | 9-55 | ధను |
| కార్తిక | కృష్ణ | 4 | 06-11-09 | శుక్ర | 12-20 | అభిజిత్ |
| కార్తిక | కృష్ణ | 10 | 12-11-09 | గురు | 06-00 | తులా |
| మార్గ | శుక్ల | 3 | 19-11-09 | గురు | 12-40 | అభిజిత్ |
| మార్గ | శుక్ల | 5 | 22-11-09 | రవి | 12-20 | అభిజిత్ |
| మార్గ | శుక్ల | 6 | 23-11-09 | సోమ | 08-25 | ధను |
| మార్గ | శుక్ల | 10 | 27-11-09 | శుక్ర | 08-20 | ధను |
| మార్గ | కృష్ణ | 1 | 03-12-09 | గురు | 12-20 | అభిజిత్ |
| మార్గ | కృష్ణ | 10 | 11-12-09 | శుక్ర | 08-40 | ధను |

## గృహప్రవేశ ముహూర్తములు

| మాసం | పక్షం | తిథి | తేది | వారం | గం. ని. | లగ్నం |
|---|---|---|---|---|---|---|
| చైత్ర | కృష్ణ | 1 | 10-4-09 | శుక్ర | 10-40 | మిథున |
| చైత్ర | కృష్ణ | 7 | 17-4-09 | శుక్ర | 5-32 | మీన |
| చైత్ర | కృష్ణ | 9 | 19-4-09 | రవి | 5-20 | మీన |
| వైశాఖ | శుక్ల | 3 | 27-4-09 | సోమ | 9-20 | వృషభ |
| వైశాఖ | శుక్ల | 12 | 06-5-09 | సోమ | 4-40 | మీన |
| వైశాఖ | శుక్ల | 14 | 08-5-09 | శుక్ర | 4-30 | మీన |
| వైశాఖ | కృష్ణ | 1 | 10-5-09 | రవి | 4-05 | మీన |
| జ్యేష్ఠ | శుక్ల | 5 | 28-5-09 | గురు | 9-40 | కర్క |
| జ్యేష్ఠ | శుక్ల | 12 | 04-6-09 | గురు | 9-40 | కర్క |
| జ్యేష్ఠ | కృష్ణ | 3 | 11-6-09 | గురు | 9-30 | కర్క |
| జ్యేష్ఠ | కృష్ణ | 4 | 12-6-09 | శుక్ర | 9-10 | కర్క |
| జ్యేష్ఠ | కృష్ణ | 10 | 18-6-09 | గురు | 9-25 | కర్క |
| ఆషాఢ | శుక్ల | 2 | 24-6-09 | బుధ | 4-05 | మీన |
| ఆషాఢ | శుక్ల | 3 | 25-6-09 | గురు | 4-05 | మీన |

## సూర్యసిద్ధాంత వివరణము

మనమొనరించు కర్మలన్నింటికి కొన్ని ప్రధానాంగములనిపించును. విహిత కాలమందు చేయు కర్మము శుభఫలము నిచ్చును. కనుక విహిత కాలమునందే శాస్త్రోక్త కర్మములను చేయవలెను.

ఈ కర్మస్త్రలు (1) వారము (2) తిథి (3) నక్షత్రం (4) యోగ (5) కరణములని 5 అంగములతో కూడియుండును. వర్షారంభమునుండి ప్రారంభించి వర్షాంత్యదినమున వార, తిథ్యాదులగు 5 అంగముల పుస్తకమును పంచాంగమందురు.

స్నాన, దాన, జప, తర్పణాది కార్యములు రాబోవు జన్మలందు ఫలముల నిచ్చును. ఇపుడు వాటి ఫలితములు తెలియవు కనుక ఈ కర్మలను అదృష్ట ఫలక కర్మములని వ్యవహరింతురు. ధర్మశాస్త్రములందు చెప్పబడిన ఈవిధమగు అన్ని కర్మలను సూర్యసిద్ధాంత పంచాంగమునందు గల తిథి వారములు మొదలగు ఐదు అంగములను తెలిసి ఆచరించవలెను.

ఈ పంచాంగములో మరికొన్ని విభాగములు కలవు. (1) జనవరి మొదలగు 12 క్రైస్తవమాసముల, తారీఖులు, (2) రవివారము మొదలగు 7 వారములు ఆయాదినములందు వ్రాయబడిన వారములు ఆనాటి సూర్యోదయ కాలము నుండి మరుసటి దినము సూర్యోదయ కాలమువరకు ఉండును. (3) తిథులు ఘుడియలు, విఘుడియలు (4) నక్షత్రములు ఘుడియలు, విఘుడియలు అంత్యమయ్యే కాలములను ఘటీపళములలో చూపించబడినవి. (7) ధర్మశాస్త్ర విషయము గ్రహముల విచారము మొదలగునవి ఆయా తిథులందు చేయవలసిన ధర్మ విషయములకు సంబంధించిన దానినంతయు చదువుకొని అనుష్ఠించుటకు యోగ్యముగా రూపించబడినది. చివరకు శ్రాద్ధతిథిని నిర్ణయించి వ్రాయబడిన ఆ తేదీ, ఆ వారము, ఆ తిథి యొక్క శ్రాద్ధమునే చేయవలెను. శ్రాద్ధాభావమని వ్రాయబడినచో ఆదినమునందు ఏ శ్రాద్ధమూ లేదు. మరియు ఒకే దినం రెండు లేక మూడు దినముల శ్రాద్ధమని ఉంటే ఆదినమే ఆ రెండు మూడు దినము శ్రాద్ధములను అనుష్ఠించవలెను.

## గౌరీ పంచాంగం

### పగలు

| గం. | గం. | రవి | చంద్ర | మంగ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|---|
| 06.00 | 7.30 | ఉద్యో | అమృ | రోగ | విషం | ఉద్యో | రోగ | విషం |
| 7.30 | 9.00 | లాభ | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 9.00 | 10.30 | విషం | ఉద్యో | జ్వరం | జ్వరం | జ్వరం | అమృ | జ్వరం |
| 10.30 | 12.00 | అమృ | జ్వరం | లాభం | ఉద్యో | లాభ | కలహ | ఉద్యో |
| 12.00 | 1.30 | శుభం | లాభం | అమృ | రోగ | అమృ | లాభం | శుభం |
| 1.30 | 3.00 | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 3.00 | 4.30 | అమృ | లాభం | విషం | దనం | కలహ | ధనం | దనం |
| 4.30 | 6.00 | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | లాభం | లాభం |

### రాత్రి

| గం. | గం. | రవి | చంద్ర | మంగ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|---|
| 06.00 | 7.30 | శుభం | రోగం | జ్వరం | లాభం | సుఖం | అమృ | విషం |
| 7.30 | 9.00 | అమృ | లాభ | ఉద్యో | రోగ | రోగ | జ్వరం | ఉద్యో |
| 9.00 | 10.30 | జ్వరం | ఉద్యో | కలహ | విషం | కలహ | కలహ | శుభం |
| 0.30 | 2.00 | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 12.00 | 1.30 | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 1.30 | 3.00 | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 3.00 | 4.30 | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 4.30 | 6.00 | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |